# ఒక్కొక్క పూవేసి చందమామ

ఒక్కొక్క పూవేసి చందమామ

ఒక్క జాము ఆయె చందమామ

శివుడింక రాడాయె చందమామ

శివుని పూజాలాయె చందమామ

రెండేసి పూలేసి చందమామ

రెండు జాములాయె చందమామ

శివుడింక రాడాయె చందమామ

శివుని పూజాలాయె చందమామ

మూడేసి పూలేసి చందమామ

మూడు జాములాయె చందమామ

శివుడింక రాడాయె చందమామ

శివుని పూజాలాయె చందమామ

నాలుగేసి పూలేసి చందమామ

నాలుగు జాములాయె చందమామ

శివుడింక రాడాయె చందమామ

శివుని పూజాలాయె చందమామ

ఐదేసి పూలేసి చందమామ

ఐదు జాండలాయె చందమామ

శివుడింక రాడాయె చందమామ

శివుని పూజాలాయె చందమామ

ఆరేసి పూలేసి చందమామ

ఆరు ఝూములాయె చందమామ

శివుడింక రాడాయె చందమామ

శివుని పూజాలాయె చందమామ

ఏడేసి పూలేసి చందమామ

ఏడు జాములాయె చందమామ

శివుడింక రాడాయె చందమామ

శివుని పూజాలాయె చందమామ

ఎనిమిదేసి పూలేసి చందమామ

ఎనిమిది జాములాయె చందమామ

శివుడింక రాడాయె చందమామ

శివుని పూజాలాయె చందమామ

తొమ్మిదేసి పూలేసి చందమామ

తొమ్మిది జాములాయె చందమామ

శివుడింక రాడాయె చందమామ

శివుని పూజాలాయె చందమామ

పాదేసి పూలేసి చందమామ

పాది జాములాయె చందమామ

శివుడింక రాడాయె చందమామ

శివుని పూజాలాయె చందమామ

క్రింద ఇల్లుగట్టి చందమామ

మీద మేడగట్టి చందమామ

మేడలో యున్నడే చందమామ

మాయదారి శివుడు చందమామ

రుద్రాక్ష వనములో చందమామ

నిద్రచెయ్యావాయె చందమామ

బంతీయ వనములో చందమామ

బంతూలాడవాయె చందమామ

మల్లీయ వనములో చందమామ

మాటలాడవాయె చందమామ